# అధ్యాయము 22

# నిబంధన గ్రంథము

## (భాగము 3)

నిబంధన గ్రంథం (20:22-23:33) ఈ అధ్యాయములో కూడా కొనసాగుతుంది, దానిలో భావార్థక మరియు అభావార్థక హెచ్చరికలు ఉన్నాయి. నిర్గమ. 22లో దొంగతనము గూర్చి, విగ్రహారాధన గూర్చి, కనికరం చూపించవలసిన అవసరమును గూర్చి మరియు దేవుడు గౌరవించబడవలసిన మార్గమును గూర్చిన నియమాలు ఉన్నాయి.

ఇతరుల ఆస్తికి వ్యతిరకంగా చేసిన నేరముల జాబితాతో ఈ అధ్యాయము మొదలౌతుంది. ఈ నియమాలు ఎనిమిదవ ఆజ్ఞయైన “దొంగిలకూడదు” (20:15) అను దానికి వివరణ మరియు అన్వయము అని చెప్పవచ్చు. చట్టాల్లో దొంగతనమునకు (22:1-4), ఇతరుల ఆస్తికి సంబంధించి నిర్లక్ష్యానికి (22:5, 6), ఇతరుల ఆస్తిని ఉపయోగించే సమయంలో అశ్రద్ధకు (22:7-15), మరియు మరొకని కుమార్తెను దుర్వినియోగానికి (22:16, 17) సంబంధించిన నియమాలు ఉన్నాయి. అప్పుడు, విగ్రహారాధనకు సంబంధించిన నేరాలను గూర్చి వివరించిన భాగం తరువాత (22:18-20), ప్రజలతో ఏ విధంగా మెలగాలి అనేదానిపై అధ్యాయము ఉపదేశము ఇస్తుంది. సమాజంలోని దురదృష్టకరమైన సభ్యుల పట్ల - పరదేశులు, విధవలు, అనాధలు, మరియు బీదలు వీరిపై ఇశ్రాయేలీయులు కనికరం చూపాలి (22:21-27). చివరకి, దేవునిని సరైన పద్ధతిలో గౌరవించడానికి గల హెచ్చరికలు ఇవ్వబడ్డాయి (22:28-31).

### ఆస్తుల కొరకు చేయు నేరాలు (22:1-17)

#### దొంగతనము (22:1-4)

**1ఒకడు ఎద్దునైనను గొర్రెనైనను దొంగిలించి దాని అమ్మినను చంపినను ఆ
యెద్దుకు ప్రతిగా అయిదు ఎద్దులను ఆ గొర్రెకు ప్రతిగా నాలుగు గొర్రెలను ఇయ్యవలెను.
2దొంగ కన్నము వేయుచుండగా వాడు దొరికి చచ్చునట్లు కొట్టబడినయెడల అందువలన
రక్తాపరాధముండదు. 3సూర్యుడు ఉదయించిన తరువాత వాని కొట్టినయెడల వానికి
రక్తాపరాధముండును; వాడు సరిగా సొమ్ము మరల చెల్లింపవలెను. వానికేమియు**

**లేకపోయిన యెడల వాడు దొంగతనము చేసినందున అమ్మబడవలెను. [4]వాడు దొంగిలినది ఎద్దయినను గాడిదయైనను గొర్రెయైనను సరే అది ప్రాణముతో వానియొద్ద దొరికినయెడల రెండంతలు చెల్లింపవలెను.**

ఈ భాగంలోని మొదటి సమూహంగా ఉన్న చట్టాలు (నియమాలు) దొంగతనమునకు, ఒకడు మరొకని యొద్ద నుండి దొంగిలించిన దానికి సంబంధించినవి. ప్రతి ఉదాహరణ ఎనిమిదవ ఆజ్ఞను ఉల్లంఘించిన వ్యక్తి దోషిగా ఉన్నాడా లేడా (20:15) మరియు, ఒకవేళ ఐతే, ఎటువంటి ప్రత్యకమైన జరిమానా విధించాలి అన్నవాటిని నిర్ణయిస్తుంది.

వాక్యభాగమును సున్నితంగా (సులభంగా) (RSV; NRSV; NEB; REB) చేసేందుకు అనేక అనువాదాలు ఈ వచనాలను తిరిగి క్రమపరచడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వెర్షన్లు వచనాలను ఈ క్రింది ఇవ్వబడిన పద్ధతిలో తిరిగి క్రమపరుస్తాయి: 1, 3b, 4, 2, 3a. వచనము 1 ("ఒకడు ఎద్దునైనను లేదా గొర్రెనైనను దొంగిలిస్తే . . ."), అనువాదం వచనము 3bతో కొనసాగుతుంది ("వాడు సరిగా సొమ్ము మరల చెల్లింపవలెను . . ."), తరువాత వచనము 4 ("వాడు దొంగిలినది ప్రాణముతో వానియొద్ద దొరికినయెడల . . ."), ఆ తరువాత వచనము 2 మరియు 3a ("దొంగ కన్నము వేయుచుండగా వాడు దొరికితే . . . సూర్యుడు ఉదయించిన తరువాత . . ."). అయితే, ఈ వచనాలు NASBలో కనబడిన దానికంటే మరొక క్రమమును చూపించు మూలప్రతుల రుజువు లేదు. ఇక్కడ కనిపించే క్రమము లేని పద్ధతి హెబ్రీ వాక్యభాగంలో కావాలని చేసిన chiastic పద్ధతి (ABBA)గా కనిపిస్తుంది:

A1: "ఒకడు ఎద్దునైనను గొర్రెనైనను దొంగిలించి దాని అమ్మినను చంపినను ఆ ఎద్దుకు ప్రతిగా అయిదు ఎద్దులను ఆ గొర్రెకు ప్రతిగా నాలుగు గొర్రెలను ఇయ్యవలెను" (22:1).

B1: "దొంగ కన్నము వేయుచుండగా వాడు దొరికి చచ్చునట్లు కొట్టబడినయెడల అందువలన రక్తాపరాధముండదు" (22:2).

B2: "సూర్యుడు ఉదయించిన తరువాత వాని కొట్టినయెడల వానికి రక్తాపరాధముండును" (22:3a).

A2: "వాడు సరిగా సొమ్ము మరల చెల్లింపవలెను. వానికేమియు లేకపోయిన యెడల వాడు దొంగతనము చేసినందున అమ్మబడవలెను. వాడు దొంగిలినది ఎద్దయినను గాడిదయైనను గొర్రెయైనను సరే అది ప్రాణముతో వానియొద్ద దొరికినయెడల రెండంతలు చెల్లింపవలెను" (22:3b, 4).

**వచనము 1.** అధ్యాయము ఈ సూత్రముతో మొదలౌతుంది: ఒకవేళ ఒకడు **ఎద్దునైనను లేదా గొర్రెనైనను దొంగిలినయెడల** మరియు దాని నుండి తప్పించుకుంటే, అతడు **ఎద్దు** కొరకు అయిదంతలు మరియు **గొర్రె** కొరకు నాలుగంతలు చెల్లించాలి. నష్టపరిహారములోని వ్యత్యాసం బహుశా గొర్రెకంటెను కుటుంబంలో ఎద్దుకు పాముఖ్యత ఉందను సత్యంపై ఆధారపడి ఉంది. R. Alan Cole ఈ విధంగా వ్రాసాడు,

“శిక్షణ పొందిన ఎద్దు విలువైనది మాత్రమే కాదు, గాని గొర్రె కంటే ఎద్దు భర్తీ చేయబడడం కష్టం.”[1] బహుశా ఈ శిక్షకు అత్యంత ప్రాముఖ్యమైన అంశం ఏంటంటే దానిలో లేనిది. పశ్చిమ ఆసియాలోని ఇతర చట్టాలకు విరుద్ధంగా, మోషే ధర్మశాస్త్రం ఆస్తికి వ్యతిరేకంగా చేసిన నేరమునకు - అనగా ఉదాహరణకు దొంగ యొక్క చేతిని నరికి వేయడం లాటి చర్యలకు ఫలితంగా మరణమును లేదా శరీరమును వైకల్యమును (అవయవమును తీసివేయడం) ఆశించదు. నేడు దొంగతనానికి విధించు జరిమానా వలెకాక, ధర్మశాస్త్రము చెరసాలలో నిర్బంధించడం లేదా సమయాన్ని గడపడమును గూర్చి సూచించదు. కనీసం, ప్రాచీన ఇశ్రాయేలులో పోలీసు బలగాలు లేవు, మరియు చెరసాలలు లేదా జైలులు కూడా లేవు.

**వచనము 2.** వచనము 1లో నున్న నియమము ఈ తెలుపని ప్రశ్నను రేకెత్తుతుంది: దొంగ చావు చేత శిక్షించబడడు గనుక నేరము చేస్తున్నప్పుడు చంపబడిన దొంగ సంగతి ఏమిటి? జవాబు ఏంటంటే రాత్రివేళ ఇంటి యజమాని అక్రమంగా అలుముకున్నవానిని **కొట్టి** మరియు చంపితే, అతడు నిర్దోషి. అతడు వానిని కొట్టినప్పుడు కావాలని చంపలేదు అని ఇక్కడ ఉపయోగించిన బాష సూచిస్తుంది (21:12 చూడండి).

**వచనము 3. అయితే, సూర్యుడు ఉదయించిన తరువాత** ఇంటి యజమాని దొంగను చంపినయెడల, **వానికి రక్తాపరాధముండును**. దొంగను చంపుట వలన కలిగిన రక్తాపరాధము ఇంటి యజమానికి మరణశిక్షను విధిస్తుంది.

రెండు సందర్భాలలో గల వ్యత్యాసం రాత్రివేళ దొంగ కనిపించడన్న సత్యంలో ఆధారపడి ఉంటుంది. దొంగిలించాలనే ఆలోచనో లేక హత్య చేయాలనే ఆలోచనో తెలుసుకోడానికి ఇంటి యజమాని అతని ఉద్దేశాలను బట్టి చెప్పలేడు.[3] అతడు తనను మరియు తన కుటుంబమును రక్షించుకునే హక్కు కలిగి ఉన్నాడు. అయితే, “సూర్యుడు ఉదయించిన తరువాత” పగటివేళ వెలుగులో, దొంగ చేసే పనిని ఇంటి యజమానుడు చూడగలడు. అతడిని దొంగగా గుర్తించెను, గాని సంభావ్య హంతకుడిగా కాదు, అతనిని చంపడానికి ఇంటి యజమానికి ఎటువంటి హక్కు లేదు.

ఇశ్రాయేలీయుడు తనను రక్షించుకొను హక్కును గూర్చి, చనిపోయే అవకాశం ఉన్నట్లు కనబడినప్పుడు ఘోరమైన శక్తితోనైన సరే తనను తాను రక్షించుకొను హక్కును గూర్చి ఈ నియమము బోధిస్తుంది.[4] ఆస్తి కంటే ప్రాధాన్యతనిచ్చిన దొంగ జీవితము యొక్క విలువను కూడా సమర్థిస్తుంది. మోషే ధర్మశాస్త్రం ప్రకారంగా, ఒక వ్యక్తి జీవితము - దొంగ జీవితము కూడా - ఏ ఆస్తి కన్నను విలువైనది.[5]

మరొక తెలుపని ప్రశ్న ఏంటంటే: దొంగిలించిన జంతువుకు దొంగ నాలుగంతలు లేదా అయిదంతలు చెల్లించలేనివాడైతే, ఏమి చేయాల? అతడు **దొంగతనము చేసినందున అమ్మబడవలెను**, మరియు నిస్సందేహంగా డబ్బు బాధపడిన పార్టీకి ఇవ్వబడాలి.

**వచనము 4.** వచనము 4లో చివరిగా తెలుపబడని ప్రశ్న ఏంటంటే: దొంగ దొంగిలించిన జంతువును అమ్మకుండా లేదా తినకుండా ఉంటే, జరిమానా ఏంటి? జంతువు **అది ప్రాణముతో వానియొద్ద దొరికినయెడల**, సజీవంగానున్న జంతువు

సరైన యజమానికి తిరిగి ఇచ్చేయాలి. నాలుగంతలు లేదా అయిదంతలు దాని విలువను చెల్లించుటకు బదులుగా దొంగ దాని విలువకు **రెండంతలు చెల్లింపవలెను.**

## చేను పట్ల బాధ్యత లేకుండా ఉండుట (22:5, 6)

**5ఒకడు చేనునైనను ద్రాక్షతోటనైనను మేపుటకు తన పశువును విడిపించగా ఆ పశువు వేరొకని చేను మేసినయెడల అతడు తన చేలలోని మంచిదియు ద్రాక్షతోటలోని మంచిదియు దానికి ప్రతిగా ఇయ్యవలెను. 6అగ్ని రగిలి ముండ్ల కంపలు అంటుకొనుటవలన పంట కుప్పయైనను పంట పైరైనను చేనైనను కాలిపోయినయెడల అగ్ని నంటించినవాడు ఆ నష్టమును అచ్చుకొనవలెను.**

రెండవ సమూహంలో నున్న నియమాలు పొరుగువాని పొలమునకు కలిగించిన నష్టమునకు సంబంధించినవి.

**వచనము 5.** రెండు సందర్భాలు ఇక్కడ వివరించబడ్డాయి. ఒక జంతువు (పశువు) **విడిపించుకొని** మరియు **వేరొకని చేను మేయుట**. ఎద్దు చావుకు సంబంధించిన నియమాలు పాటించుటలో (21:33, 34), ఆ పశువు తిన్న దానికి ప్రతిఫలంగా దాని యొక్క యజమాని చెల్లించాలి. అలా చేయుట వలన, గాయపడిన యజమానుని గాయమును స్వల్పం చేయలేడు. బదులుగా, అతనికున్నదానిలో **మంచిదియు దానికి ప్రతిగా ఇయ్యవలెను.**

**వచనము 6.** రెండవ సందర్భము, పొలములో మొక్కలు నాటుటకు లేక గడ్డి మొలచుటకు వీలుగా భూమి మీద ఉన్న ముళ్ల కంపను కాల్చుటకు యజమాని స్వయంగా **మంట** రాజేసిన సందర్భమును తెలియజేస్తుంది (22:5 చూడండి). అయితే, ఈ అశ్రద్ధ వల్ల, అగ్ని చెయ్యి దాటిపోయి, వెరొకని **పొలములోని ధాన్యమును** నాశనం చేసెను. అలాటి సందర్భంలో, **అగ్ని నంటించినవాడు ఆ నష్టమును అచ్చుకొనవలెను.**

రెండు సందర్భాలలో, ఉల్లంఘించిన వ్యక్తి అశ్రద్ధ గలిగిన వాడే తప్ప హాని కలిగించు వాడు కాడు. అనుకొనని తప్పులు జరిగినప్పుడు, గాయపడిన పార్టీకి నష్టపరిహారం చెల్లిస్తే సరిపోతుంది. అలాటి పరిస్థితులకు ఎటువంటి నేరారోపణలు ఉండవు.

## ఇతరుల సామాన్లను సురక్షితంగా ఉంచుటలో వైఫల్యం (22:7-15)

**7ఒకడు సొమ్మయినను సామానైనను జాగ్రత్తపెట్టుటకు తన పొరుగువానికి అప్పగించినప్పుడు అది ఆ మనుష్యుని యింట నుండి దొంగిలింపబడి ఆ దొంగ దొరికినయెడల వాడు దానికి రెండంతలు అచ్చుకొనవలెను; 8ఆ దొంగ దొరకనియెడల ఆ యింటి యజమానుడు తన పొరుగువాని పదార్థములను తీసికొనెనో లేదో పరిష్కారమగుటకై దేవునియొద్దకు రావలెను. 9ప్రతి విధమైన ద్రోహమును గూర్చి అనగా ఎద్దునుగూర్చి గాడిదను గూర్చి గొర్రెనుగూర్చి బట్టనుగూర్చి పోయినదాని నొకడు**

**చూచి యిది నాదని చెప్పినదాని గూర్చి ఆ యిద్దరి వ్యాజ్యెము దేవుని యొద్దకు**
**తేబడవలెను. దేవుడు ఎవనిమీద నేరము స్థాపించునో వాడు తన పొరుగువానికి**
**రెండంతలు అచ్చుకొనవలెను. [10]ఒకడు గాడిదనైనను ఎద్దునైనను గొర్రెనైనను మరి ఏ**
**జంతువునైనను కాపాడుటకు తన పొరుగువానికి అప్పగించినమీదట, అది చచ్చినను**
**హాని పొందినను, ఎవడును చూడకుండగా తోలుకొని పోబడినను, [11]వాడు తన**
**పొరుగువాని సొమ్మును తీసికొనలేదనుటకు యెహోవా ప్రమాణము వారిద్దరిమధ్య**
**నుండవలెను. సొత్తుధారుడు ఆ ప్రమాణమును అంగీకరింపవలెను; ఆ నష్టమును**
**అచ్చుకొననక్కరలేదు. [12]అది నిజముగా వానియొద్దనుండి దొంగిలింపబడినయెడల**
**సొత్తుదారునికి ఆ నష్టమును అచ్చుకొనవలెను. [13]అది నిజముగా చీల్చబడినయెడల**
**వాడు సాక్ష్యముకొరకు దాని తేవలెను; చీల్చబడినదాని నష్టమును అచ్చుకొన**
**నక్కరలేదు. [14]ఒకడు తన పొరుగువానియొద్ద దేనినైనను బదులు దీసికొనపోగా దాని**
**యజమానుడు దానియొద్ద లేనప్పుడు. అది హానిపొందినను చచ్చినను దాని**
**నష్టమును అచ్చుకొనవలెను. [15]దాని యజమానుడు దానితో నుండిన యెడల దాని**
**నష్టమును అచ్చుకొననక్కరలేదు. అది అద్దెదైనయెడల అది దాని అద్దెకు వచ్చెను.**

మూడవ సమూహం, తనకు అప్పగించిన ఆస్తిని కాపాడడంలో విఫలమైన వ్యక్తిపై దృష్టి ఉంచుతుంది. ఈ సమయంలో మూడు పరిస్థితులు చిత్రీకరించబడ్డాయి: మొదటిది “డబ్బు లేదా వస్తువులు” ఒకని కొరకు ఉంచుటను గూర్చి చెప్తుంటే, రెండవది ఒక జంతువు వేరొకని కొరకు ఉంచుటను తెలియజేస్తుంది మరియు మూడవది అరువు తీసుకున్న ఆస్తిని గూర్చి మాట్లాడుతుంది.

**వచనము 7.** మొదటిది **పొరుగువానికి అప్పగించిన సొమ్ము లేదా సామానును** గురించి. అలాటి పద్ధతి బ్యాంకులు రాక క్రితం బహుశా అందుబాటులో ఉండేది. ఒకరికి అప్పగించినదానిని **దొంగ** దొంగిలించినట్లైతే, అతడు దొంగిలించిన దానికి రెండింతలు విలువను అతడు తిరిగి చెల్లించాలి (22:4 పోల్చండి).

**వచనము 8. దొంగ దొరకకపోతే**, దొంగిలించబడిన సామాను యొక్క యజమాని వద్ద కేవలం **ఇంటి యజమాని** చెప్పు మాట మాత్రమే ఉంటుంది అదేంటంటే సామాను దొంగిలించబడింది. ఇది జరిగితే, తన ఆస్తిని అప్పగించబడిన వ్యక్తి వాస్తవానికి అతని సామాన్లను అమ్మి అతని కొరకు డబ్బు ఉంచుకున్నాడని నమ్మవచ్చు. అలాటి పరిస్థితిలో, ఇద్దరు మనుష్యులు న్యాయాధిపతుల యొద్దకు ఒక కోర్టు విధానంలో రావాలి.

22:8, 9లో “న్యాయాధిపతులు”గా అనువదించబడిన పదం אֱלֹהִים (*’elohim*) మరియు ఈ పదమును “దేవుడు” అని అనువదించవచ్చు (21:6పై వ్యాఖ్యానం చూడండి). “దేవుని యెదుట” అను అర్థమును ఇస్తే అప్పుడు నిందింపబడిన వ్యక్తి దేవుని ప్రతినిధుల యెదుట కనబడాలి, బహుశా పవిత్ర స్థలములో. అప్పుడు దొంగతనం వలన నిందింపబడిన వ్యక్తి ఇశ్రాయేలీయుల అధికారుల యెదుట తాను నిర్దోషి అని నిరూపించాబడాలి (22:11 చూడండి). J. Philip Hyatt ప్రకారంగా, “దేవుని యెదుట ప్రమాణము చాలా బలమైనది గనుక యెవరూ కూడా తప్పుగా ప్రమాణం చేయరు అని ఊహించబడింది.”[6] బహుశా Urim మరియు Thummim ద్వారా ఈ

రెండు పార్టీలు దైవ ప్రార్థనను అందుకున్నారని John I. Durham వాదించాడు (28:30 చూడండి).[7]

**వచనము 9.** అన్ని రకములైన అస్తులను, జంతువులను మరియు వస్తువులను కలిగి ఉండడానికి ఈ వచనము నియమమును విస్తరింపజేస్తుంది. ఒకడు **దొంగిలించబడిన** వస్తువును తన పొరుగువాని ఆస్తిలో చూచానని నమ్మిన పరిస్థితిని గూర్చి కూడా ఈ నియయము మాట్లాడుతుంది. అది జరిగినప్పుడు, "'**ఇది నాది**'; నేను కోల్పోయిన ఆస్తి ఇదే అని యజమానుడు చెప్పెను." అప్పుడు ఇద్దరు మనుష్యులు న్యాయాధిపతుల యెదుటకు లేదా "దేవుని యెదుటకు" వెళ్లారు. ఎవని మీద నేరము స్థాపించబడిందో - అతనికి చెందనిది తీసుకున్న వ్యక్తి లేదా **పొరుగువానిపై నింద మోపిన** వ్యక్తి - ఎదుటి పార్టీకి పోయిన వస్తువుకు **రెండింతలు** విలువను **చెల్లించాలి.**[8]

**వచనములు 10, 11.** ఈ రెండవ సందర్భంలో, **పొరుగువానిని తన కొరకు** ఉంచుకొనుమని చెప్పినట్లు చూపిస్తుంది గాని ఉంచుకొనబడినది ఏంటంటే **జంతువు.** పొరుగువానికి అప్పగించబడినది పోయిన మునుపటి సందర్భాలవలె; ఈ సందర్భంలో **అది చచ్చినను హాని పొందినను, ఎవడును చూడకుండగా తోలుకొని పోబడవచ్చు.** మరల, జంతువును ఉంచుకొన్న వ్యక్తి దానిని నిజముగా తను తీసుకునే అవకాశం ఉంది. ఈ సందర్భంలో, **యెహోవా యెదుట ప్రమాణము** - బహుశా దేవుని ప్రతినిధుల యెదుట ప్రమాణము - ఆ విషయమును స్థిరపరుస్తుంది. జంతువును ఉంచుకొను వ్యక్తి అలాటి ప్రమాణం చేస్తే, జంతువు యొక్క **యజమాని** అతని మాటను **అంగీకరించాలి** మరియు **నష్టపరిహారం** అచ్చుకొననక్కర లేదు.

**వచనము 12.** జంతువు **నిజముగా వానియొద్దనుండి దొంగిలింపబడినయెడల**, దానిని ఉంచుకొన్న వ్యక్తి **నష్టపరిహారం** జంతువు యొక్క **యజమానునికి** చెల్లించాలి ఎందుకంటె బహుశా అతని యొక్క నిర్లక్ష్య వైఖరి వలన. అయితే, అతడు నేరమునకు దోషిగా లేనందున రెండింతలు చెల్లించవలసిన అవసరం లేదు.

**వచనము 13.** జంతువు అడవి మృగముల చేత **నిజముగా చీల్చబడినయెడల**, దానిని ఉంచుకొన్న వ్యక్తి ఆ జంతువు యొక్క యజమానికి **సాక్ష్యము కొరకు** శవమును చూపించాల్సిన అవసరం ఉంది (ఆమోసు 3:12 చూడండి). అడవి మృగము చేసిన దానికి ఆ మనుష్యుడు బాధ్యుడు కాడు గనుక అతడు **నష్టపరిహారం** చెల్లించవలసిన అవసరం లేదు.

**వచనము 14.** మూడవ సందర్భం **పొరుగువానికి** అప్పగించుదానికంటే, అప్పుతీసుకున్న లేదా అద్దెకు ఇచ్చిన ఆస్తిని గూర్చి మాట్లాడుతుంది. ఉదాహరణకు, తన భూమిని దున్నేందుకు వేరొకని ఎద్దును **ఒకడు** అరువు తీసుకోవచ్చు. బదులు తీసుకొన్న జంతువు యజమానుడు దానితో లేని సమయంలో చచ్చినను లేదా **హాని పొందినను**, బదులు తీసుకున్న వ్యక్తి **యజమానికి నష్టపరిహారం** చెల్లించాలి.

**వచనము 15.** మరో ప్రక్క, **యజమానుడు** జంతువు చచ్చినప్పుడు లేదా హాని కలిగినప్పుడు దానితో ఉంటే దానిని ఉపయోగించువాడు **నష్టమును అచ్చుకొననక్కరలేదు.** జంతువు యొక్క యజమాని ప్రత్యక్షంగా ఉన్నాడు గనుక,

హాని లేదా చావు అనేది బహుశా వినియోగదారుని నిర్లక్ష్యం వల్ల కలుగలేదు మరియు అది తప్పించుకొనలేనిదిగా ఉంది; అందువలన, తప్పుచేసాననే బాధ వినియోగదారునికి లేదు. అంతేకాక, జంతువు అద్దెదైనయెడల, అద్దె తీసుకొనుటకు చేసిన ఖర్చు దానిని వినియోగించుటకు చెల్లించాల్సిన దానితో సరిపోతుంది.[9]

## ఒకని కుమార్తెను దుర్వినియోగపరచుట (22:16, 17)

**[16]ఒకడు ప్రధానము చేయబడని ఒక కన్యకను మరులుకొల్పి ఆమెతో శయనించినయెడల ఆమె నిమిత్తము ఓలి ఇచ్చి ఆమెను పెండ్లి చేసికొనవలెను. [17]ఆమె తండ్రి ఆమెను వానికి ఇయ్యనొల్లనియెడల వాడు కన్యకల ఓలిచొప్పున సొమ్ము చెల్లింపవలెను.**

"ఆస్తి" కొరకు జరిగించిన నాలుగవ నేరం ఒకని కుమార్తెను దుర్వినియోగము చేయుటను గూర్చి మాట్లాడుతుంది. ఒకని కుమార్తెను "ఆస్తిని"గా పరిగణించడం నేడు అనేకమందికి వికర్షణగా ఉన్నను, ప్రాచీన ఇశ్రాయేలులో తన కుమార్తె వివాహం అయ్యేంతవరకు ఆమె తండ్రి "యాజమాన్యంలో" ఉండేది. అందుచేత, ఆమెను దుర్వినియోగం చేయడం "ఆస్తికి వ్యతిరేకంగా నేరం చేయడం"గా భావించబడింది. ఈ నేరం "'ఆస్తిని నాశనం,' చేయు లెక్కలో వస్తుంది తప్ప 'సామాజిక బాధ్యత' లెక్కలో రాదు" అని Peter Enns వివరించాడు.[10] పరిశీలనలో ఉన్న సందర్భంలో, ఒక పురుషుడు వివాహము చేయబడని లేక నిశ్చితార్థం కాని ఒక "కన్యకను మోహిస్తాడు."

**వచనము 16.** ఈ సందర్భం మోహమును గూర్చి మాట్లాడుతుంది తప్ప అత్యాచారం గురించి కాదని గ్రహించడం ప్రాముఖ్యం. స్త్రీ బెదిరించుట వలన లేదా మోసము వలన మోహించబడిందే తప్ప బలవంతాన కాదు అని Nahum M. Sarna చెప్పాడు. అమ్మాయి భాగంగా సమ్మతి అనుమానంగా ఉంది"; "చట్టపరమైన అంశాల క్రమం అనేది 'దోచుకున్న ఆస్తి నుండి దొంగిలించబడిన హృదయం వరకు' ఉన్నదని Ibn Ezra చెప్పాడు. రెండు కూడా ఆర్థిక నష్టం మరియు పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉన్న నేరాలు."[11]

తదుపరి, ఇక్కడ చిత్రీకరించబడిన అమ్మాయి మాట్లాడలేదు; ఆమె వివాహం చేసుకొనినను లేదా ఆమెకు వేరొక పురుషునితో నిశ్చితార్థం జరిగినను, ఆ పురుషుడు వ్యభిచారము చేసిన దోషిగా ఉండేవాడు. నిశ్చితార్థం అయిన స్త్రీ ఇష్టంగా (ఇద్దరు రాళ్లతో కొట్టి చంపబడాలి) లేదా అయిష్టంగా (పురుషుని మాత్రమే రాళ్లతో చంపాలి) పురుషునితో లైంగిక సంబంధం కలిగియుంటే దానికున్న జరిమానా ద్వితీ. 22:23-27లో చెప్పబడింది. సూచించబడిన జరిమానా ఏంటంటే, అతడు **ఆమె నిమిత్తము ఓలి ఇచ్చి** ఆమెను పెండ్లి చేసికొనవలెను. కన్యకలకు ధర నిర్ణయించబడిందని వాక్యభాగము సూచిస్తుంది.

**వచనము 17. తండ్రి** ఆమెను అతనికి ఇవ్వకపోతే, ఆ వ్యక్తి ఆమెకు **ఓలి** ఇవ్వవలసిందే.[12] R. Alan Cole పరిస్థితిని క్రింది చెప్పిన విధంగా వివరించాడు:

ఇది [కుమార్తెను మోహించడమునకు సంబంధించిన నియయము] దొంగతనమును గూర్చిన సాధారణ శీర్షికలో వస్తుంది. ఒక అవివాహిత, తన తండ్రి ఆస్తి, మరియు కొద్దిసమయంలో అతడు వివాహ బహుమానమును లేదా 'వధువు - ధరను' [వరకట్నము] అందుకుంటాడు . . . ఈ సందర్భంలో, వధువు - ధరను చెల్లించకయే పురుషుడు ఆమెను తీసుకున్నాడు గనుక, అతడు ఓలిని చెల్లించాలి, ఇప్పుడు ఇంకెవరు చెల్లిస్తారు?[13]

ఈ నియమమును గూర్చి రెండు విషయాలు ప్రాముఖ్యమైనవి. (1) వివాహేతర సంబంధం - వివాహం కానీ వ్యక్తితో లైంగిక సంబంధం కలిగియుండడం అనేది వ్యభిచారమను పాపంతో పోల్చబడలేదు. ఈ సందర్భంలో, క్రొత్త నిబంధన యొక్క నైతిక ప్రామాణం పాత నిబంధన కంటే ఉన్నతంగా ఉంది. (2) కన్యకను మోహపు చూపు చూసినప్పుడు దానికి జరిమానా న్యాయంగా ఉన్ననూ, నేరం ప్రధానంగా పరిహారం చెల్లించబడవలసిన తండ్రికి వ్యతిరేకంగా ఉంది. ఆమె తండ్రి అభ్యంతరం చెబితే తప్ప, కుమార్తె భర్తను పొందుకుంటుంది. వివాహము భర్త నిర్ణయం కాదుగాని, తండ్రిది.

## విగ్రహారాధనకు సంబంధించిన మరణశిక్షార్థమైన నేరాలు (22:18-20)

**[18]శకునము చెప్పుదానిని బ్రదుకనియ్యకూడదు. [19]మృగసంయోగముచేయు ప్రతివాడు నిశ్చయముగా మరణశిక్ష నొందవలెను. [20]యెహోవాకు మాత్రమే గాకవేరొక దేవునికి బలి అర్పించువాడు శాపగ్రస్తుడు.**

ఈ వచనాలలోని మూడు నియమాలు పది ఆజ్ఞలలోని మొదట రెండింటికి అనగా యెహోవా కాకా ఇతర దేవుళ్లను కలిగియుండుటను నిషేధించిన ఆజ్ఞలకు అనుసంధానించబడి ఉన్నాయి (20:3-6).

**వచనము 18.** ఈ వచనాలలోని మొదటిది మాంత్రిక విద్యను (శకునము) నిషేదిస్తుంది. "శకునము చెప్పువాడు," అను పుంలింగ పదమునకు బదులుగా **శకునము చెప్పునది** అను స్త్రీలింగ పదము ఉపయోగించబడింది ఎందుకంటె శకునము చెప్పువారిలో స్త్రీలు ఎక్కువగా ఉన్నారు గనుక. శకునము చెప్పునది అద్భుతమైన సహాయం మరియు మార్గదర్శకత్వం కొరకు దేవుడైన యెహోవాకు బదులుగా ఇతరులను సంప్రదిస్తుందని జ్ఞాపకం ఉన్నంతవరకు శకునమునకు మరణశిక్ష ఘోరమైనది (ద్వితీ. 18:9-14 చూడండి). స్వాభావికంగా, మాంత్రిక విద్య ఇతర "దేవుళ్ల" వాస్తవికతను మరియు శక్తిని తెలియజేస్తుంది, తదుపరి, (మంత్ర విద్యను) అభ్యసించువాడు యెహోవాకు కాకా ఇతర దేవుళ్లకు విధేయత చూపుతున్నాడని తెలియజేస్తుంది.

ఈ నిషేధం నేడు కూడా వర్తిస్తుంది,[14] అది క్రైస్తవులు మాధ్యమాలు నుండి, హస్తసాముద్రికుల నుండి, జ్యోతిష్కుల నుండి ఎటువంటి సహాయం కోరకూడదని చెప్తుంది. అయితే, ఏ విధంగా అయితే క్రైస్తవ యుగములో వ్యభిచారులకు మరణ శిక్ష వర్తించదో అదే విధంగా నేడు శకునము చెప్పువారికి లేక చేతబడి చేయువారికి మరణ

శిక్ష వర్తించదు.[15] క్రీస్తు రాజ్యము "ఈ లోక సంబంధమైనది కాదు," కాబట్టి పాపులను భౌతికంగా శిక్షించుటకు ఆయన సంఘ సభ్యులకు ఎటువంటి అధికారము లేదు.

**వచనము 19.** పశుప్రాయతను నిషేధించడం మొదటి చూపులో, "వ్యభిచరించవద్దు" అను ఏడవ ఆజ్ఞ యొక్క వివరణగా కనిపిస్తుంది (20:14). ఖచ్చితంగా, అది ఆ ఆజ్ఞకు సంబంధించినదిగా కనిపిస్తుంది. అయితే, ఈ సందర్భంలోని దీని స్థానం మరొక సంబంధమును సూచిస్తుంది. కొన్ని కనానీయుల దేవుళ్లను (దేవతలు) జంతువులతో లైంగిక సంబంధాలు కలిగి ఉన్నట్లు చిత్రీకరించబడ్డాయి. అందుచేత, ఈ ఆజ్ఞ, లైంగిక దుష్ప్రవర్తనకు మాత్రమే సంబంధించినది కాదుగాని ఇతర దేవతలను ఆరాధించు దుష్ప్రవర్తనను కూడా సూచిస్తుంది. Peter Enns లేవీయకాండము 18:23-25ను పునరావృతం చేస్తూ, పశుప్రాయమను పాపము ఒక క్రూరమైన నేరం (cultic offense) అని చెప్పాడు.[17] ఏ సందర్భంలోనైనా, ఈ పాపమునకు దోషిగా ఉన్న ఇశ్రాయేలీయుడు **చంపబడాలి** (లేవీయ. 20:15, 16; ద్వితీ. 27:21).[18]

**వచనము 20.** నిబంధన గ్రంథంలోని నియమాల సమూహమునకు విరుద్ధంగా, ఈ మూడు నియమాల సమూహము ప్రాథమిక సూత్రమును మొదట్లో కాకుండా చివర్లో చెప్తుంది. సాధారణ నియమము, యెహోవాకు తప్ప వేరే దేవుళ్లకు బలి అర్పించడం నిషేధించబడిందని వచనము 20లో చెప్పబడింది. **కేవలం యెహోవాను గాక** వేరొక దేవుని ఆరాధించువాడు **పూర్తిగా నాశనం చేయబడతాడని** చెప్తూ, ఈ నియమము **యెహోవాను మాత్రమే** *ఆరాధించని* వాని కొరకు ఇవ్వబడిన శిక్షలను అధిగమిస్తుంది. క్రియా పదము חָרַם (*charam*), "పూర్తిగా నాశనం చేయబడుట" అని అనువదించబడింది ఇది "చంపబడుట" అని అనువదించబడిన పదమునకు భిన్నంగా ఉంది. "సాధారణ మరణ సూత్రం కంటే ఎక్కువ కష్టమును సూచిస్తుంది. ఇది పూర్తి వినాశనమును మరియు నేరస్తుల ఆస్తిని నాశనం చేయడమును సూచిస్తుందని," Sarna చెప్పాడు.[19]

## కనికరమునకు సంబంధించిన నియమాలు (22:21-27)

**[21]పరదేశిని విసికింపవద్దు, బాధింపవద్దు; మీరు ఐగుప్తు దేశములో పరదేశులై యుంటిరి గదా. [22]విధవరాలినైనను దిక్కులేని పిల్లనైనను బాధపెట్టకూడదు. [23]వారు నీ చేత ఏ విధముగా నైనను బాధనొంది నాకు మొర్రపెట్టినయెడల నేను నిశ్చయముగా వారి మొరను విందును. [24]నా కోపాగ్ని రవులుకొని మిమ్మును కత్తిచేత చంపించెదను, మీ భార్యలు విధవ రాండ్రగుదురు, మీ పిల్లలు దిక్కులేనివారగుదురు. [25]నా ప్రజలలో నీయొద్దనుండు ఒక బీదవానికి సొమ్ము అప్పిచ్చినయెడల వడ్డికిచ్చువానివలె వానియెడల జరిగింపకూడదు, వానికి వడ్డికట్టకూడదు. [26]నీవు ఎప్పుడైనను నీ పొరుగువాని వస్త్రమును కుదవగా తీసికొనినయెడల సూర్యుడు అస్తమించువేళకు అది వానికి మరల అప్పగించుము. [27]వాడు కప్పుకొనునది అదే. అది వాని దేహమునకు వస్త్రము; వాడు మరి ఏమి కప్పుకొని పండుకొనును? నేను దయగలవాడను, వాడు**

**నాకు మొర్రపెట్టిన యెడల నేను విందును.**

ఈ తదుపరి భాగము కనికరమును గూర్చిన దేవుని నియమములను గూర్చి బోధిస్తుంది. ఇశ్రాయేలీయులు పరదేశుల (22:21), విధవరాండ్రు మరియు అనాథల పట్ల (22:22-24), మరియు బీదల (22:25-27) పట్ల కనికరం చూపించాలి. Sarna ఈ విధంగా వ్రాసారు,

> విగ్రహారాధన యొక్క అనైతికతకు మరియు ఇశ్రాయేలు దేవుని నైతిక స్వభావానికి మధ్య భేదాన్ని ఏర్పాటు చేయడానికి ఈ మానవతావాద నిబంధనలు పూర్వ సంస్కృతి చట్టాల తరువాత ఏర్పాటు చేయబడియుండవచ్చు (వచనములు వ. 17-19). దీనికి తోడు, అన్య మత అలవాట్లను తిరస్కరించుట (వ. 19) పరదేశుల పట్ల ఎలాంటి హింసలేని మంచి వర్తన చూపుటపై ప్రభావం చూపదను ఆలోచనను ఇవి పునరుద్ఘాటిస్తాయి (వ. 20).[20]

రూపంలో ఈ నియమాలు ముందున్న నియమాలకు భిన్నంగా ఉన్నాయి. మునుపటి నియమాలు "ఒకవేళ/అప్పుడు" ("casuistic" రూపం) అను పదాలతో చెప్పబడితే, ఈ నియమాలు పది ఆజ్ఞలవలె "నీవు చేయాలి" లేదా "నీవు చేయకూడదు" ("apodictic" రూపం) అను సాధారణ వాక్యాలతో చెప్పబడింది. తదుపరి, ముందుగా నేరస్థులకు జరిమానాలు ప్రత్యేకంగా చెప్పబడినను, బీదల వద్ద వడ్డీ ఆశించువారు లేదా పరదేశులను దుర్వినియోగపరచువారిని శిక్షించుటకు ఇశ్రాయేలీయులకు ఎటువంటి నిబంధన లేదు. ఇవి మనస్సాక్షికి సంబంధించిన విషయాలు.

అయితే, వర్గీకృత ఆవశ్యకతలకు విధేయత చూపుటకు కారణాలు వాక్యభాగంలో ఇవ్వబడ్డాయి. (1) ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశంలో పరదేశులుగా ఉన్నారు కాబట్టి దయతో ఉండాలి (22:21), వారు పరదేశులపట్ల దయకలిగి ఉండాలి. (2) వారి అనుభవము మరియు ఆ అనుభవాలు రేకెత్తించే సానుభూతి ద్వారా వారు ప్రేరేపించబడాలి; బీదవాడు రాత్రివేళ కప్పుకొను వస్త్రమును కోల్పోతే, అతడు కొప్పుకొని పండుకొనుటకు ఏమియు ఉండదు మరియు అతనికి చలి పుట్టును (22:27). (3) మరి ముఖ్యంగా, దేవుడు వారికి కనికరమును చూపించెను గనుక వారివారు శ్రద్ధ తీసుకొనలేని పరిస్థితులో వారిని శ్రద్ధ తీసుకోవాలి. అందుచేత, బలహీనులను బాధపెడితే, ఆయన వారిని బాధపెదతాడు (22:23, 24). "విధవరాండ్ర పట్ల మరియు తండ్రిలేని వారి పట్ల దేవుడు ఒక ప్రత్యేక ప్రేమ కలిగియున్నాడు" అని Wilbur Fields చెప్పాడు.[21]

అణచివేయబడినవారిపై, బలహీనులపై, సమాజములో వెలుపల ఉండు వారిపై దేవుడు శ్రద్ధ చూపిస్తున్నాడని తరచు పాత నిబంధన గ్రంథంలో చెప్పబడింది (ద్వితీ. 14:29; 16:11, 14; 24:17-21; 26:12, 13; 27:19; కీర్త. 94:6; యెష. 1:23; 10:2; యిర్మీ. 7:5-7; జెకర్యా 7:10; మలకీ 3:5). అదేవిధంగా, వెనుకబడినవారిపై క్రైస్తవులు శ్రద్ధ వహించాలి.

**వచనము 21.** కనికరమును గూర్చి మాట్లాడిన వాక్యభాగం యొక్క మొదటి

పేరాలో, ఇశ్రాయేలీయులు **పరదేశిని విసికించకూడదు లేదా బాధించకూడదని** చెప్పాడు. పాఠమును అమలుపరచడానికి ఇశ్రాయేలీయుల తాము పొందిన బాధను జ్ఞాపకం చేసాడు. "మీరు బాధనొందినట్లు ఇతరులను బాధపెట్టకూడదని" దేవుడు చెప్పినట్లు కనిపిస్తుంది. ఇక్కడ "పరదేశి" ఎవరంటే ఇశ్రాయేలీయుల మధ్య నివసించు ఇశ్రాయేలీయుడు కానివాడు; גֵּר (*ger*) అను హెబ్రీ పదము నివాస విదేశీయుడను (విదేశీ నుండి వచ్చి అక్కడ నివసిస్తున్నవాడిని) సూచిస్తుంది. ఇశ్రాయేలీయులతో ఇశ్రాయేలీయులు కాని అనేకమంది ఐగుప్తును విడచిపెట్టారు (12:38), మరియు ధర్మశాస్త్రము వారికి వసతి కల్పించింది. వారు వాగ్దాన దేశం సమీపించిన తరువాత ఇతరులు వారితో నివసించవచ్చు.

**వచనములు 22-24. విధవరాలినైనను దిక్కులేని పిల్లనైనను బాధపెట్టవద్దని** దేవుడు ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. అలాటి వ్యక్తుల పట్ల శ్రద్ధ వహించువారు ఎవ్వరు ఉండరు కాబట్టి వారు మానవులను వేటాడువారి చేతిలో చిక్కుకొంటారు. నిశ్చయముగా ఈ నిస్సహాయుల **మొరను ఆలకించి** వారిని బాధించు వారిని **చంపి**, కనికరము చూపనివారి **భార్యలను విధవలనుగా** చేసి మరియు వారి **కుమారులను తండ్రి లేనివారిగా చేస్తానని** దేవుడు చెప్పాడు. ధర్మశాస్త్రమును పాటించువారికి, దేవుడు "వారు చేసింది వారికి" ("like for like") తిరిగి ఇచ్చేస్తాడు. బీదలను, విధవరాండ్రను, మరియు అనాధలను (తండ్రిలేని వారిని) ఇశ్రాయేలీయులు బాధపెడుతున్నారంటే రాజ్యము చేరలోకి తీసుకొనబడిందని అర్థం (ద్వితీ. 27:19; 28:49, 50; యెష. 1:16-20; యిర్మీ. 7:4-7).

**వచనము 25.** కనికరమును గూర్చిన రెండవ పేరాలో, ఇశ్రాయేలీయులు **బీదవారి** యొద్ద **వడ్డీ ఆశించడం** నిషేధించబడింది (లేవీయ. 25:35-38; ద్వితీ. 23:19, 20 చూడండి). బీదవానికి డబ్బు అవసరమైన యెడల, అతనికిచ్చు రుణం ఒక వ్యాపార లావాదేవిగా కాకుండా దానధర్మ చర్యగా భావించాలి: ఎక్కువగా ఉన్న వ్యక్తి తక్కువ ఉన్న వ్యక్తికి సహాయపడడం.[22] "బీదలు అనుదానికి పదము [עָנִי, *'ani*] అనగా కొరతతో మునిగిపోవడం, మరియు వచనము 22లో 'బాధించు' [עָנָה, *'anah*] అను క్రియాపదంతో సంబంధం కలిగి ఉంది."[23]

**వచనములు 26, 27.** స్పష్టంగా, అప్పిచ్చు ఇశ్రాయేలీయుడు, తనకు అవసరము లేకపోయినను అప్పుకు యాదృచ్ఛికంగా బీదవాని యొద్ద **వస్త్రమును** అంగీకరించవచ్చు. రుణమిచ్చువాడు వస్త్రమును తీసుకుంటే, సూర్యుడు అస్తమించు వేళకు అతడు దానిని తిరిగి ఇయ్యవలెను; లేకపోతే, బీదవాడు పండుకొనునప్పుడు ఏమియు ఉండదు. విధవరాండ్రకు మరియు అనాధలకు సంబంధించిన నియమాలలో (ధర్మశాస్త్రం), బీదలపై కనికరమును చూపించు ఆజ్ఞకు విధేయత చూపుటకు గల కారణమును దేవుడు ఇచ్చాడు: ఆయన వారిని కాపాడువాడు గనుక.

## దేవునిని గౌరవించు నియమాలు (22:28-31)

**28నీవు దేవుని నిందింపగూడదు, నీ ప్రజలలోని అధికారిని శపింపకూడదు. 29నీ**

**మొదటి సస్యద్రవ్యములను అర్పింప తడవుచేయకూడదు. నీ కుమారులలో జ్యేష్ఠుని నాకు అర్పింపవలెను. [30]అట్లే నీ యెద్దులను నీ గొర్రెలను అర్పింపవలెను. ఏడు దినములు అది దాని తల్లియొద్ద ఉండవలెను. ఎనిమిదవ దినమున దానిని నాకియ్యవలెను. [31]మీరు నాకు ప్రతిష్ఠింపబడినవారు గనుక పొలములో చీల్చబడిన మాంసమును తినక కుక్కలకు దాని పారవేయవలెను.**

ఆస్తికి మరియు కనికరమునకు సంబంధించిన చట్టములకు అదనంగా, అధ్యాయము 22లో దేవునిని గౌరవించుటకు సంబంధించి ప్రతికూల మరియు అనుకూల సూచనలను ఇస్తుంది. ఇది విగ్రహారాధనకు సంబంధించిన పాపములను అనగా మరణశిక్షకు అర్హమైన దానిని గూర్చి మాట్లాడుతుంది (22:18-20), మరియు దేవుని ప్రజలు ప్రత్యేక విధాలుగా ఆయనను గౌరవించడానికి అవసరమైన కొన్ని చట్టముల సముదాయంతో ముగుస్తుంది (22:28-31). శిక్షలను లేదా అమలు ప్రక్రియలను ప్రత్యేకంగా చూపకుండా ఇవి "నీవు చేయాలి" మరియు "నీవు చేయకూడదు" అను పద సమూహములతో ఏర్పరచబడ్డాయి.

**వచనము 28.** ఈ చట్టములలో మొదటిది **దేవునిని నిందించడం** తప్పు అని సూచిస్తుంది. "దేవుడు" అనుదానికి పదము אֱלֹהִים (*'elohim*). *'elohim* బహువచనములో ఉంది కాబట్టి, కొన్నిసార్లు ఇది ఇశ్రాయేలు చుట్టుప్రక్కలున్న రాజ్యాల యొక్క అన్యమత "దేవతల"ను గూర్చి చెప్పుటకు ఉపయోగపడుతుంది. ఈ సందర్భంలో, పదము ఇశ్రాయేలు యొక్క అద్వితీయ సత్యదేవునిని సూచిస్తుంది గాని "దేవతలను" కాదు. అలాటి దేవతలు కనీసం (దేవతలుగా) అంగీకరించబడనప్పుడు ఆ "దేవతలను" నిందించకూడదని ధర్మశాస్త్రం ఇశ్రాయేలీయులకు చెప్పడం ఊహించలేని విషయం. *'elohim* అను పదము "పరిపాలకులను" లేదా "న్యాయాధిపతులను" కూడ సూచిస్తుంది వచనము 28లో కొంతమంది వ్యాఖ్యాన కర్తలు [ఈ అర్థమునకు] మద్దతు పలుకుతున్నారు (21:6; 22:8పై వ్యాఖ్యానం చూడండి).

"దేవునిని నిందించడం" అంటే దైవ నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదనే మూడవ ఆజ్ఞను ఉల్లంఘించడం (20:7). ఈ నేరం యొక్క తీవ్రత తరువాత పంచ గ్రంథంలో (Pentateuch) కనిపించు కథలో చూడవచ్చు. మరొకనితో పోట్లాడుతుండగా, ఇశ్రాయేలీయురాలి కుమారుడు మరియు ఐగుప్తీయుడు "యెహోవా నామమును దూషించి శపించారు." ఫలితంగా, దూషించిన వాడికి "మరణశిక్ష విధించవలెను" అని దేవుడు మోషేకు చెప్పాడు. దేవుని హెచ్చరికలకు స్పందనగా, ఇశ్రాయేలీయులు ఆ వ్యక్తిని "పాళెము వెలుపలికి తీసికొనిపోయి రాళ్లతో వాని చావగొట్టవలెను" (లేవీయ. 24:10-16, 23).

**నీ ప్రజలలోని అధికారిని శపించడం** అంటే అతడు అధికారిగా మారుటకు కారణమైన దేవునిని దూషించడంతో సమానము. తరువాత పంచగ్రంథంలో ఈ చట్టం యొక్క గంభీరత్వం కూడా బాగా వివరించబడింది. కొంతమంది ఇశ్రాయేలీయులు మోషే మరియు అహరోనుపై తిరుగుబాటు చేసినప్పుడు, దేవుడు అధికారులను (నాయకులను) నియమించాడు, వారిని దేవుడు పూర్తిగా నాశనం చేసాడు (సంఖ్యా. 16). క్రొత్త నిబంధన గ్రంథంలో, ప్రధాన యాజకుని గురించి మాట్లాడిన పిమ్మట పౌలు

ఈ వచనమును ఉల్లేఖించాడు (అపొ. 23:5).

**వచనములు 29, 30.** ఇశ్రాయేలీయులు ఇతర దేవతలకు బలులు అర్పించకూడదని, ఆయనకు మాత్రమే అర్పించాలని దేవుడు అప్పటికే వారికి చెప్పాడు (22:20). ఈ వచనాల్లో, ఇశ్రాయేలీయులు ఆయనకు ప్రథమ ఫలములను - **పంటలో** (ధాన్యం) మరియు **ద్రాక్షాపంటలో** (ద్రాక్షా రసంలో) ఉత్తమమైనది అర్పించాలని ఆయన ప్రత్యేకించి చెప్పాడు. ఉత్తమమైంది ఇవ్వాలను మాట వారి **కుమారులలో** జ్యేష్ఠులను మరియు జంతువులలో జ్యేష్ఠులకు సంబంధించి కూడా చెప్పబడింది. అందుచేత, వారి పొలములకు కూడా అదే సూత్రము వర్తిస్తుంది (23:19; ద్వితీ. 18:4; 26:1, 2 చూడండి). జంతువులు మరియు కోసిన పంటలు అక్షరార్థంగా అర్పించవలసిందే గాని జ్యేష్ఠ కుమారుని మాత్రం డబ్బు చేత లేదా సమానమైన అర్పణ చేత విడిపించాలి (13:12, 13; 34:20).

ఇశ్రాయేలీయులు ఇతర దేవతలకు బలులను అర్పించక కేవలం యెహోవాకు మాత్రమే బలిని అర్పించాలను వాస్తవము ఒక ముఖ్యమైన సూత్రమును వివరిస్తుంది: పాపకరమైనదాని నుండి కేవలం తప్పించుకుంటే సరిపోదు గాని; దేవుని ప్రజలు ఆయన కోరుకున్నది చేయడంలో నిమగ్నమైపోవాలి.

**వచనము 31. పొలములో చీల్చబడిన** జంతువు యొక్క **మాంసము తినుట** నిషేదించుటను గూర్చి ఈ చిన్న కథనములో చివరి ఆవశ్యకత. ఉదాహరణకు, తోడేలుచే చంపబడిన గొర్రె యొక్క మిగిలిన మాంసమునకు దీనిని అన్వయించవచ్చు. దానిని తినుటకంటే, యజమానుడు **దానిని** కుళ్లిన పదార్థములను తిను వాటిగా పిలువబడే **కుక్కలకు పారవేయవలెను** (1 రాజులు 14:11; 16:4; 21:19, 23, 24; 22:38; 2 రాజులు 9:10, 36; కీర్త. 59:6, 14, 15; 68:23; యిర్మీ. 15:3). ఎందుకు? ఒక స్పష్టమైన జావాబు ఏమిటంటే, పోలములో చంపబడిన జంతువు యొక్క రక్తము దాని శరీరములో నుండి పూర్తిగా యింకిపోదు; అందువలన, దాని రక్తమును కుడా తినకుండా దాని మాంసమును తినుట అసాధ్యము. పూర్వమే రక్తమును తినకూడదు అను ఒక పాత నియమము అక్కడ ఉండెను (ఆది. 9:3, 4; ద్వితీ. 12:16, 23 చూడండి).

ఆ విధమైన జంతువును ఇశ్రాయేలీయులు తినకపోవుట అనుదానికి వారు దేవునికి **పరిశుద్ధులుగా** ఉండుటకు మధ్య సంబంధం ఏమిటి? పరిశుద్ధులుగా ఉండుట అంటే "ప్రత్యేకించబడుట," మరియు రక్తము తినకుండా మానుట అనునది పొరుగువారి నుండి ఇశ్రాయేలీయులను ప్రత్యేకించే ఒక ఆచారము. ఇశ్రాయేలీయుల యొక్క "పరిశుద్ధతకు" లేదా "ప్రత్యేకించబడుట"కు ఇది ఒక గుర్తు - ఇశ్రాయేలీయులు దేవుని యొక్క ప్రజలు అను ఒక సత్యము. "ఇశ్రాయేలీయులు అందరూ వాస్తవికముగా యాజకుల స్థితిలో ఉన్నారు (నిర్గమ. 19:6). నిషిద్ధమైన మాంసము తినుట ద్వారా యాజకుడు తనకు తానే అపవిత్రపరచుకొనుట అనునది ఊహించరానిది (మరియు అలా దేవుని అపవిత్రపరచుట)"[24] అని Cole చెప్పాడు.

# అన్వయము

## మోషే ధర్మశాస్త్రమును నేడు ఎలా ఉపయోగించాలి? (అధ్యా. 20-23)

నిర్గమ. 20-23లో దేవుడు మోషేకు దయచేసిన నియమాలను చూస్తాము. క్రైస్తవులుగా మనము ఈ నియమాలను చదివినప్పుడు, మనకు వాటివలన ప్రయోజనము ఏమిటని మనము ఆశ్చర్యపడవచ్చు - ఈ లేఖనభాగము నేడు ఎలా “ప్రయోజనకరము” (2 తిమోతి 3:16, 17). పది ఆజ్ఞల విలువను మనము చూస్తాము (20:1-17), కానీ న్యాయపరమైన వివరణలు సంధర్భరహితమైనవి. నిర్గమ. 20-23లో కనిపించే ఈ న్యాయ పరమైన లేఖనములను క్రైస్తవులుగా మనము ఎలా ఉపయోగించాలి?

ఈ ధర్మశాస్త్రాన్ని నేడు మనపై పరిగణలోనికి తీసుకోవాలా? ఈ లేఖనభాగాలను మన నియమాలుగా పరిగనించలేము, ఎందుకంటే పాత నిబంధన తీసివేయబడెను అని క్రొత్తనిబంధన బోధిస్తుంది గనుక (గలతీ. 3:24, 25). పది ఆజ్ఞలు కుడా, నేడు మనకు కట్టుబడి ఉండవు.

నేడు దేశాలు ధర్మశాస్త్రాలతో పరిపాలించబడాలని దేవుడు ఉద్దేశిస్తున్నాడని మనం అనుకొనవలెనా? ఈ నియమాలు అందరికీ కాదు. దేవుడు ఇశ్రాయేలు ఆదర్శవంతమైన సమాజంగా, ఒక “పరిశుద్ధ దేశముగా” ఉండాలని కోరుకున్నాడు. ఆ నియమ ఆధారిత సూత్రాలను మనము అనుకరించాలి (నిర్దిష్టమైన నియంత్రణలు కాదు). ఈ సూత్రాలు ఒక సరియైన సమాజమునకు ఆదర్శాలు:

1. న్యాయము మరియు ధర్మము.
2. విదవరాండ్రు మరియు అనాదలు, పేదవారు, ఇశ్రాయేలీయుల మధ్య నివసించే పొరుగువారు, వృద్ధులు, వికలాంగుల పట్ల దయా మరియు కనికరము.
3. మానవుల యొక్క విలువ. జంతువులు లేదా వస్తువులు నుండి వేరుగా మానవులు ఉంచబడ్డారు. మానవుని జీవితం ఎంత విలువైనదంటే, కుయుక్తితో ఆ జీవితమును తీసుకొనుటకు గల ఏకైక శిక్ష హంతకుని యొక్క ప్రాణమును తీసుకొనుట.
4. గృహము మరియు కుటుంబము యొక్క ప్రాధాన్యత.
5. దొంగతనమునకు వ్యతిరేకమైన చట్టాలు ద్వారా సొంత ఆస్తి రక్షించబడింది.
6. వ్యక్తిగత బాధ్యత.
7. కేంద్ర బిందువుగా ఏకైక నిజ దేవుని ఆరాధించుట.

ధర్మశాస్త్రాన్ని అధ్యయనం చేయడం ద్వారా క్రైస్తవులు ఎంతో నేర్చుకొనవచ్చు (రోమా. 15:4 చూడండి). దేవుని ద్వారా నియమించబడిన నియమాలు తన ప్రజలలో ఏవిధమైన విలువలు ఉండాలో అనుదానిని సూచిస్తున్నాయి. నేడు ఈ క్రింది సూత్రాలను మన జీవితాలలో అన్వయించుకొనుట ద్వారా ఇవి ఆయనను

సంతోషపెట్టడానికి సహాయపడతాయి.

*దేవున్ని మన జీవితాల్లో కేంద్రదృష్టిగా పెట్టుట.* ఇశ్రాయేలులో, జీవితములో ప్రతీ అంశము దేవుని నియమముచే పరిపాలించబడును. అదేవిధంగా, క్రైస్తవుని జీవితములో ప్రతీ అంశము దేవుని నియమముచే పరిపాలించబడవలెను. ప్రతీ దానిలో ఆయన చిత్తమును చేయుటను గూర్చి మనము ఆందోళన చెందాలి. ఆరాధనలో, కుటుంబములో, వ్యాపారములో, మరియు వినోదములో, "దేవుడు నన్ను ఏమి చేయమంటున్నాడు?" అని మనము అడుగవలెను.

*మనకంటే తక్కువ భాగ్యముతో ఉన్నవారి పట్ల దయ కలిగియుండుట.* పేదల పట్ల, దాసుల పట్ల, విధవలు అనాధుల పట్ల, మరియు పరదేశుల పట్ల జాలి కలిగియుండుట అనునది పాతనిబంధన నియమాలు కోరినవి. మనము, కూడా, అభాగ్యులకు సహాయపడుటలో ఆందోళన కలిగియుండాలి.

*మంచిగా మరియు న్యాయముగా ఉండాలి.* ధర్మశాస్త్రములో మంచితనము మరియు న్యాయముపై ఉన్న వక్కాణము అనునది సంఘములో ఉన్నవారితో మరియు బయట వారితో ఖచ్చితముగా మంచిగా మరియు న్యాయముగా వ్యవహరించవలెనన్న అవసరమును చూపుతున్నాయి.

*ధర్మశాస్త్రానికి ఆధారమైన సూత్రాలను సంఘములో ఉదాహరించుట.* ప్రతీ మనుష్యుని జీవితమును మనము గౌరవించవలెను, ప్రతీ వ్యక్తి హక్కులను మరియు బాధ్యతలను గుర్తించాలి, న్యాయమును మరియు మంచితనమును విలువకట్టాలి, ప్రతీవారికీ జాలిని చూపించాలి, కుటుంబ ప్రాధాన్యతను నొక్కి చెప్పాలి, మరియు దేవున్ని ఆయన చిత్తాన్ని సమాజానికి పునాదిగా వేయాలి. మనము చేస్తే, "దేశములకు వెలుగుగా" (యెష. 42:6), "కొండమీద ఉన్న పట్టణము" వలె (మత్తయి 5:14), బయటవారిని తన యొక్క సహవాసములోనికి ఆకర్షించేదిగా మన సంఘము ఉంటుంది.

*ముగింపు.* పాతనిబంధన నియమములు ప్రాధాన్యమైనవి కావని, వాటిని మనము చదువనవసరము లేదని మనము అనుకొంటూ ఉంటాము. ఏదేమైనా, ఇశ్రాయేలు ఎలా ఉండాలని దేవుడు కోరుకున్నాడో వాటిలో మనము చూస్తాము. చాలా మేరకు, కనీసము సూత్రములో, ఈ రోజు తన ప్రజలుగా దేవుడు మనము అలా ఉండాలని కోరుతున్నాడు.

## దరిద్రుల పట్ల మన బాధ్యత (22:21-27)

ధర్మశాస్త్రము, దాని వ్యక్తిగత శాసనాలతో, దేవుని ప్రజల బాధ్యతలకు సంబంధించి ఎప్పుడూ నిజమైన సూత్రాలను ఇస్తుంది. వాటిలో ఒక సూత్రము ఏమనగా దేవుని ప్రజలు అభాగ్యులను ప్రయోజనముగా తీసుకొనకుండా, వారికి సహాయము చేయవలెను. పరదేశులకు, విధవలకు మరియు అనాధులకు, బీదలకు ఇశ్రాయేలు విచక్షణను చూపాలి. లేవీయకాండము 19:14 ఆధారముగా, మనము ఆ పట్టికకు వికలాంగులను జతచేయవచ్చు.

క్రొత్తనిబంధన ఏమి చెప్పుచునది? మత్తయి 25:31-46; గలతీ. 2:10; 6:10;

మరియు యాకోబు 1:27 చూడండి. క్రైస్తవులమైన మనము, దరిద్రులను ఎందుకు సంరక్షించాలి? అదే కారణాలలో కొన్ని దేవుడు ఇశ్రాయేలునకు ఇచ్చెను:

*పాపము యొక్క బానిసత్వములో నుండి మనము విడిపించబడినాము.* ఆత్మీయముగా మరియు వస్తుపరముగా మనము ఎక్కువగా దీవింపబడినందున, మనము ఇతరులకు దీవెనకరంగా ఉండాలి.

*ఎందుకనగా మనము జాలిని చూపించాలి.* మనకు వారు చేయాలి అనుకునేది మనము ఇతరులకు చేయాలి (మత్తయి 7:12).

*ఎందుకనగా దరిద్రులు దేవుని హృదయమునకు సమీపంలో ప్రత్యేక స్థలమును ఆక్రమించారు.* వారి తప్పుడు వ్యవహారమునకు అతడు ప్రతీకారం తీర్చుకొనును (22:23, 24; మత్తయి 25:41-46 చూడండి). దేవుని వలె ఉండుటకు మరియు తన ఉగ్రతనుండి తప్పించుకొనుటకు, మనము దరిద్రులను సంరక్షించాలి.

## పాలకుల పట్ల గౌరవమును చూపుట (22:28)

ప్రజల పాలకుని శపించుట అనునది స్పష్టముగా దేవుని శపించుటతో సమానము. మనకు మీదనున్న పాలకుల పట్ల మనము గౌరవమును చూపాలి (రోమా. 13:1-7; 1 తిమోతి. 2:1, 2; 1 పేతురు 2:13, 17). అదేవిధంగా, సంఘములో నడిపించేవారిని మనము గౌరవించాలి (హెబ్రీ. 13:7, 17).

## "మీరు నాకు ప్రతిష్టింపబడినవారు" (22:31)

పొలములో ముక్కలుగా చీల్చబడిన జంతువు యొక్క మాంసమును తినుట అనునది ఇశ్రాయేలును కలుషితము చేస్తుంది; అది ప్రజలను "అపవిత్ర" పరుస్తుంది. ఇశ్రాయేలు "పరిశుద్ధమైన జనముగా" ఉన్నట్లే, మనము పరిశుద్ధులై ఉండవలెను (1 పేతురు 1:15; 2:9). అందువలన, ఏ కార్యమునైనా, ఏ దూరదర్శన కార్యక్రమమునైనా లేదా చలన చిత్రమునైనా, పవిత్రముగా ఉండుటకు భంగము కలిగించు, దేవుని సేవ కొరకు లోకము నుండి వేరుగా ఉండుటకు భంగము కలిగించు - ఏ వెబ్సైటునైనా - మనకు నివారించే అవసరమున్నది.

---

సూచనలు

[1]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 171.
[2]"హమ్మురబి కోడు" లో కొన్ని సందర్భాలలో దొంగలు మరణమునకు పాత్రులు. James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament*; 3d ed. (Princeton, N.J.: Princeton University Press, 1969), 166-67 (nos. 6, 7, 21, 22) చూడండి. ఒక ఇంట్లో ఒక మనిషి "అతిక్రమణ"ను చేయుటను 21వ నియమము ఊహిస్తుంది. 22:2కు ఈ చర్య సమాంతరమైనది అక్కడ "పగులగొట్టుట" (מַחְתֶּרֶת, *machthereth*) అను పదము తవ్వుట అనుదానిని సూచిస్తుంది (యోబు 24:16; యెహె. 8:8; 12:5, 7, 12

చూడండి). [3]Cole, 171. అదే అభిప్రాయం Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series లో ప్రస్తావించబడింది (Joplin, Mo.: College Press, 1976), 484. [4]Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 449. [5]James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* (Abilene, Tex.: ACU Press, 1985), 315-16. [6]J. Philip Hyatt, *Exodus*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 238. [7]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 326. [8]22:8, 9కు సమాంతరమైన శాసనమును ప్రాచీన సామీప్య తూర్పు ఇస్తుంది, అదేమనగా "ఎష్నున్న నియమములు" మరియు "హమ్మురబి కోడు." See Pritchard, 163 (nos. 36, 37), 171 (nos. 120-126). [9]ఈ మూడవ కేసులో ఉన్న అదే శాసనమును "హమ్మురబి కోడులో" మరియు "హిత్తీయుల నియమాల"లో కనుగొనబడ్డాయి. Ibid., 176 (nos. 245-249), 192 (nos. 75, 76). [10]Enns, 450.

[11]Nahum M. Sarna, *Exodus*, The JPS Torah Commentary (New York: Jewish Publication Society, 1991), 134-35. [12]"మధ్య అష్షురు నియమాలు"లోని సమాంతరతను చూడండి అక్కడ చెల్లింపు అవసరమైయున్నది మరియు తన కుమార్తెకు ఏమైనదో తండ్రి నిర్ణయించును (Pritchard, 185 [no. 56]). [13]Cole, 173. [14]ఇతర అనేక పాతనిబంధన వాక్యభాగాలు మంత్రవిద్యను మరియు ఇటువంటి ఆచారాలను ఖండించాయి (లేవీయ. 19:31; 20:6, 27; ద్వితీ. 18:10, 11; 2 రాజులు 21:6; 1 దిన. 10:13; యెష. 8:19; మీకా 5:12). క్రొత్తనిబంధన కూడా మంత్రవిద్యను మరియు చేతబడిని ఖండించాయి (గలతీ. 5:19, 20; ప్రకటన 21:8; 22:15). [15]Coffman, 321. [16]Cole, 174. [17]Enns, 451. [18]"హిత్తీయుల నియమములు" అనేక సందర్భాలలో ప్రధాన నేరముగా పశుప్రాయాన్ని ఖండించాయి. Pritchard, 196-97 (nos. 187, 188, 199, 200A) చూడండి. [19]Sarna, 137. [20]Ibid.

[21]Fields, 493. [22]"నిన్నడుగు ప్రతివానికిని ఇమ్ము; నీ సొత్తు ఎత్తికొని పోవువానియొద్ద దాని మరల అడుగవద్దు" అని చెప్పుట ద్వారా యేసు ఈ ఆజ్ఞను పొడిగించెను (లూకా 6:30). [23]Noel D. Osborn and Howard A. Hatton, *A Handbook on Exodus* (New York: United Bible Societies, 1999), 534. [24]Cole, 176.